మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 7 ఏప్రిల్ 2025 | పేజీలు 8

# సిరసనగండ్లలో సీతారామచంద్రస్వామి కళ్యాణం

- ప్రభుత్వం లాంచనాలతో స్వామివారి కళ్యాణం
- హాజరైన ఎక్సైజ్ శాఖ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు
- రాములోరి కళ్యాణం తిలకిస్తున్న భక్తులు

**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల పరిధిలో రెండవ అపర భద్రాద్రిగా పేరుగాంచిన సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు ఆధ్వర్యంలో ఉదయం ఆలయ అర్చకులు సీతారామలక్ష్మణుల ఉత్సవ విగ్రహాలను డప్పు, సన్నాయి, మంగళ వాయిద్యాల నడుమ కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. సీతారాముల మహా కల్యాణోత్సవాన్ని వేదపండితులు మధ్యాహ్నం బాజభజంత్రీల నడుమ అంగరంగ వైభవంగా కనుల పండువగా నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, పుస్తే, మెట్టెలు, ముత్యాల తలంబ్రాలను కల్యాణ మండపానికి తీసుకొచ్చి స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు. అదేవిధంగా కల్యాణంలో రాష్ట్ర పొల్యూషన్ కమిటీ సభ్యుడు ఠాగూర్ బాలాజీసింగ్, టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి ఆచ్చంపేట, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాల్ రాజు దంపతులు, గుర్క జైపాల్ యాదవ్ పాల్గొన్నారు. స్వామివారి కల్యాణ వేడుకలను తిలకించడానికి వేలాది మంది భక్తులు తరలి రావడంతో ఆలయం రామనాస్మరణంతో మారుమ్రోగింది. కల్యాణం అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డి దంపతులు, రాష్ట్ర పొల్యూషన్ కమిటీ సభ్యుడు ఠాగూర్ బాలాజీసింగ్, ఐక్యత ఫౌండేషన్ టాస్క్ వోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి , అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ దేరం రామశర్మ , ఈవో స్వర్గం ఆంజనేయులు వారికి శాలువతో సన్మానించారు. భక్తులు సీతారామచంద్రస్వామి, ఆంజనేయస్వామి, శివాలయం, ముక్కిడి పోచమ్మతల్లి, మైసమ్మతల్లి దేవాలయాలను దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకొన్నారు. ఉదయం స్వామి వారికి అభిషేకం, అర్చనలు, వేద పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రికి ప్రదోష రాజోపచారములు, హనుమత్ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దేరం రామశర్మ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ఏలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వెల్దండ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శంషోద్దీన్ బారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, తహసీల్దార్ అదందకి సునిత, డీటీ విద్యాధరిరెడ్డి, వివిధ శాఖల అధికారులు ఆలయ మేనేజర్ నిరంజన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, మాజీ ఎంపీపీ గుండె నిర్మల. విజేందర్ గౌడ్, పూజార్లు వివిధ పార్టీల నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. నేడు చిన్నరథం (పూలతేరు) సీతారామచంద్రస్వామి దేవాలయంలో సోమవారం ఉదయం స్వామి వారికి అభిషేకం, అర్చనాదులు, వేద పారాయణం, కుంకుమర్చాన, రాత్రి ప్రదోష రాజోపచారములు, చిన్నర దం( పూలరథం) నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.







## మన్యంకొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఆశ్శీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఆశ్శీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని పేదల తిరుపతి మన్యంకొండ దేవస్థానం లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కి వేద పండితులు వేద ఆశీర్వాదం అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు దేవాలయంలో నిర్వహిస్తున్న అఖండ భజనలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమయానికి మంచి వర్షాలు కురిసి రైతులకు మంచి దిగుబడి రావాలని, భగవంతుని కోరినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సుధాకర్ రెడ్డి, కుర్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, మనికొండ నరేంధర్ రెడ్డి, మల్లు అనిల్ రెడ్డి, ధర్మాపుర్ నర్సింహారెడ్డి, వెంకట్ రాములు, సిద్దప్ప, వెంకటయ్య, అనిల్ రెడ్డి, మోహన్ రెడ్డి, రఘు నాయక్, గోవింద్ యాదవ్, దశరథ్, మహేందర్ గౌడ్ , ఎమ్మెల్యే ముఖ్య కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రామాయణం సర్వ జగత్తుకు ఆదర్శం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** రామాయణం సర్వ జగత్తుకు ఆదర్శం అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణం లోని టీచర్స్ కాలనీ రామాలయంలో, సద్దల గుండు లోని శ్రీ హనుమాన్ దేవాలయం లో, వీరన్న పేట శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం లో మరియు టిడి గుట్ట లోని శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయం లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీరాముల వారి జీవితం మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనం అని , రామాయణం రచించిన వాల్మీకి మహర్షి రాములవారి 64 సుగుణాలను దర్శించి రామాయణం రచించారని ఆయన చెప్పారు. సర్వగుణ సంపన్నుడు, లోకానికి ఆదర్శప్రాయుడిగా ఉండదగిన వాడు శ్రీరాముడు అని, ఆ మహానీయుని చరిత మనకు ఆదర్శం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు గుండా మనోహర్, మెట్టుకాడి శ్రీనివాసులు, సంజీవరెడ్డి, రఘు, మెట్టుకాడి ప్రభాకర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ స్వప్న, రాజు, సతీష్, చక్రధర్, బాలు, శ్రీను, సంజీవ్, రఘు, ఎమ్మెల్యే ముఖ్య కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు శ్రీరాముడు...

- అన్యోన్య జీవితానికి ఆదర్శం సీతారాములు...
- ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి...
- పలు ఆలయాల్లో సీతారాముల కళ్యాణోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు....



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** భార్యాభర్తల అనుబంధానికి అన్నదమ్ముల అనురాగానికి, తండ్రి కొడుకుల మమకారానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే సీతారాములు అందరికీ ఆదర్శప్రాయులని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు శ్రీరామనవమి సందర్భంగా గోపాల్పేట మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి ఆలయంలోని సీతారామ లక్ష్మణులకు ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శారద రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులతో స్వామి వారికి కళ్యాణం చేయించారు మొదటగా వారు వనపర్తి పట్టణంలోని రామాలయంలో సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు బుద్ధారం గండి ఆంజనేయ స్వామి ఆలయంలోనూ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం వనపర్తి పట్టణం మర్రికుంటలోని ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, మాజీ జెడ్పిటిసి మంద భార్గవి, వనపర్తి మండల మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, కొంకి వెంకటేష్, శివన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రాన్ని ప్రారంభించిన నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక దంపతులు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో స్థానిక గ్రంథాలయం దగ్గర మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి దంపతులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువక మండల్ సభ్యులు ముందు ముందు ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ గ్రామానికి ఆదర్శంగా నిలిచి ఎలా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి. ఓబీసీ జిల్లా అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య. యువక మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం..



**కోస్గి మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు పాలెం ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక రామాలయం చౌరస్తాలో పార్టీ జండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ దేశ అభివృద్ధికి పాటుపడుతుందని అన్నారు.కేవలం 2 ఎంపీ స్థానాల నుండి ఈరోజు గత 15 ఏళ్లుగా అధికారంలో వుంటూ ప్రజల అభివృద్ధిలో కీలకంగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోటకొండ రాము,సీబీ వెంకటేష్,బద్రీనాథ్,బీడీల శ్రీకాంత్,పద్మ,కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేరపళ్ళ గ్రామంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి సందర్భంగా పేరపల్ల గ్రామములో భక్తిశ్రద్ధలతో ఘనంగా సీతారామ కళ్యాణ వేడుకలు జరుపుకున్నారు. గ్రామంలోని యువకులు, పెద్దలు, భక్తులు పెద్ద మొత్తంలో... అడుగుల భజనలతో, తాళమేళాలతో ,భజన పాటలతో, శోభాయాత్ర నిర్వహించారు. తర్వాత జరిగిన కార్యక్రమాలలో డోలారోహణము శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించుకున్నారు. గ్రామంలోని చిన్నారులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి, ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి గారు విచ్చేసి గ్రామస్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరామసేన ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో డాక్టర్ . డి . మదన్ మోహన్ రెడ్డి, జైపాల్ రెడ్డి ,వెంకట్ రాములు గౌడ్, ఆంజనేయులు, రాజు,, రఘు ,వెంకట్ రెడ్డి, శివరాజ్,, రామకృష్ణ ,గ్రామ పెద్దలు అడ్వకేట్. వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రవీందర్ గౌడ్, జగన్నాథ్, నర్సింలు గౌడ్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ...
## ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి.



**కోయిల కొండ మెజర్ న్యూస్ :** కోయిలకొండ లోని శ్రీరామ కొండ పైన జరిగిన సీతారాముల కళ్యాణానికి వచ్చిన భక్తులందరికీ నవోదయ ఆసుపత్రి చైర్మన్ శ్రీరామ కొండ ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి అందరికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా సీతారాముల కళ్యాణం ఉత్సవంలో పాల్గొని శ్రీరామ పాదాని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య. ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి. ఖాజీపూర్ గ్రామ గ్రామ మాజీ సర్పంచ్ కల్పనా బచ్చి రెడ్డి . మాజీ ఎంపీపీ శశికళభీమ్ రెడ్డి. మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి. రవీందర్ రెడ్డి. ప్రభాకర్ రెడ్డి. శ్రీధర్ రెడ్డి. ఉదయ్ రెడ్డి. రాజు. ఆంజనేయులు. లక్ష్మి నారాయణ. నరేష్ పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణం, మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండగ గా జరిగింది, భక్తిశ్రద్ధలతో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కళ్యాణాన్ని తిలకించారు, ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు, స్వామివారి కళ్యాణం అనంతరం భక్తులకు మధ్యాహ్నం తీర్థ ప్రసాదాలు అందించడం జరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా పట్టణం, గ్రామాలన్ని శ్రీరామ నామ స్మరణతో మారు మోగింది. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, భక్తులు ఉన్నారు.

### ఎమ్మెనోనిపల్లి గ్రామంలో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలంలోని యంనాన్పల్లి గ్రామంలో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం గత ఐదు సంవత్సరాలుగా గౌని అంజిలమ్మ అమ్మన్న దంపతులు ఆంజనేయుని దేవాలయం లో యజ్ఞము చేయించి సీతారాముల వారికి కళ్యాణం జరిపించి అన్నదాన కార్యక్రమం చేయించారు ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గౌని శ్రీనివాస్ ముదిరాజ్ మాజీ . ఎంపీటీసీ, ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె. నరహరి ముదిరాజ్, సచిన్ ముదిరాజ్ కాశీనాథ్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరామనవమి సందర్భంగా వైభావంగా సీతారాములా కళ్యాణ వేడుకలు





**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల పరిధిలో పలు గ్రామాలలో ఉన్న దేవాలయాలలో అధివారం శ్రీరామ నవమి సందర్బంగా హిందువుల ఆరాధ్య దైవం అయినా సీతారాములా కళ్యాణ వేడుకలు వైభవం గా నిర్వహించడం జరిగింది.నాగపూర్ గ్రామంలో గ్రామస్తులు అందరు కలిసి హనుమాన్ దేవాలయం లో సీత రాముడు స్వామి వార్ల విగ్రహాలకు వేద మంత్రాలతో కన్నుల పండుగ కల్యాణ కార్యక్రమం నిర్వహించరు.భక్తులకు ధాతల సహకారం తో అన్నదానం చేశారు. సాయంత్రం ఉత్సవా మూర్తుల విగ్రహాలతో గ్రామంలోని విధులలో శోభయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం





**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయం నందు అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణము జరిగినది శ్రీరామనవమి సందర్భంగా నారాయణపేట ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక విశ్వజిత్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు సకలగుణ సంపన్నుడు, తండ్రి మాటకు జవదాటని తనయుడుగా, రాష్ట్రంలోని ప్రజలకు ఎలాంటి లోటు లేకుండా ఆదర్శంగా రామరాజ్యం చేశాడని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ పూజారి సుంకు నర్సిములు, చిట్టెం మాధవరెడ్డి, టైలర్ శ్రీనివాస్ గౌడ్, కాపర్తి రాములు శెట్టి, జుట్ల సత్యనారాయణ గౌడ్, నీరటి నర్సిములు నాయుడు, సుంకు ఉమేష్ గుప్తా,గాజుల శివకుమార్, చీరాల సుధాకర్ రెడ్డి, నీరటి రామచంద్రయ్య, జట్రం లక్ష్మయ్య గౌడ్, ఎరకాలి కాషాయ, కెంచే జయప్రకాశ్, మధుసూదన్ రెడ్డి, నరేందర్ గౌడ్, హరీష్, క్రాంతి, కెంచే రఘువీర్, చిట్టెం రాఘవేందర్ రెడ్డి, నీరటి బాబా,పెదుమూతి రేణుక, కెంచే నరేందర్, జుట్ల ఆనంద్ గౌడ్, గ్రామపెద్దలు గ్రామ ప్రజలు మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బి.రుప ను అభినందించిన ఒరిస్సా రాష్ట్ర ఖోఖో ప్రధాన కార్యదర్శి ప్రద్యుమా మిశ్రా...



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఖోఖో అసోసియేషన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో,ఒడిస్సా రాష్ట్రము ఈనెల 1నుండి 4 వరకు పూరీలో జరిగిన జాతీయస్థాయి మహిళల, పురుషుల ఖో ఖో ఛాంపియన్ షిప్ పోటీలలోతెలంగాణ రాష్ట్రం తరపున టెక్నికల్ అఫీషియల్ గా,మండలం పరిధిలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి బి.రూప పాల్గొని, జాతీయస్థాయి ఖో ఖో పోటీలను విజయవంతం చేసినందుకు ఒరిస్సా రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రద్యుమా మిశ్రా చేతుల మీదగా మెమొంటోను అందజేసి ఆమెను అభినందించారు. పిడి, బి.రూప మాట్లాడుతూ... జాతీయస్థాయిలో టెక్నికల్ అఫీషియల్ గా మెమొంటోను అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ తరపున టెక్నికల్ ఆఫీసర్గ బి.రూప మెమొంటోను అందుకున్నందుకు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాఘవరెడ్డి, కృష్ణమూర్తి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఒబేదుల్లాకొత్వాల్, విలియం, ఉపాధ్యక్షుడు బి.గోపాలం, నిర్వహణ కార్యదర్శి బాల్ రాజయ్య,పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య, ఉపాధ్యాయ బృందము విద్యార్థులు ,గ్రామ పెద్దలు అభినందించారు.

## బిజ్వార్ లో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉట్కూర్ మండలంలోనీ బిజ్వార్ రామాలయంలో శ్రీరామ నవమి సందర్భం పూజారులు నర్సింహా చారి,రవి చారి గారు ఐదు మంది దంపతులచే గణపతి పూజ ,నవగ్రహ పూజ,హోమం మొదలగు పూజలు చేయించి గ్రామ పూజారులు నాగరాజు చారి,వేణుగోపాల చారి చే శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు..చిన్నారుల భక్తి నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సుధాకర్ రెడ్డి,భక్తులు దత్తప్ప, దొరోళ్ళ కృష్ణయ్య,హెచ్.నర్సింహా,కొండారెడ్డి నర్సింహా రెడ్డి,శేఖర్,భూపాల్ రెడ్డి,నాగిరెడ్డి, వెంకప్ప గౌడ్,మహేష్ గౌడ్,ఆంజనేయులు గౌడ్,అశోక్, పొర్ల వెంకటేష్, రమేష్, గోవింద్ రాజ్, రాఘవేంద్ర, శివారెడ్డి,రమేష్, సంజీవ, తిరుమలేశ్, శ్రీశైలం ,శివ,నర్సింహా రెడ్డి,రవి, కుర్మప్ప , లొట్టి నర్సింహా, వడప్పతదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ మండల కేంద్రం నందు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భ వ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు శివరాజ్ ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు పంది రామచంద్రయ్య ఉదయభాను రాష్ట్ర కిషన్ మోర్చా కార్యదర్శి జట్రం గోవర్ధన్ గౌడ్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మల్లయ్య ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, చీరాల విష్ణు వర్ధన్ రెడ్డి, మండల ఓబిసి మోర్చా అధ్యక్షులు రాజు సాగర్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాఘవేందర్ గౌడ్ ఉప్పరి శంకర్, మాదారం రవి కుమార్ గౌడ్, నీరటి చరణ్ దాస్ ముదిరాజ్, వింజమూరి చక్రి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### సీతారాముల కల్యాణంలో పాల్గొన్న డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లాలోని పలు గ్రామాల్లో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి... ఫౌండేషన్ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్థులతో కలిసి పాల్గొని సీతారాములను దర్శించుకున్నారు. ఇందులో భాగంగా కోయిలకొండ మండలం కోత్లాబాద్ గ్రామంలో, అప్పిరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ నిర్మలానంద గౌనోళ్ల రాంరెడ్డి రాజయోగి అచలగురు ఆశ్రమం,సీతారాముల దేవాలయంలో, అప్పిరెడ్డిపల్లి దేవునిగుట్ట దేవాలయ ప్రాంగణంలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో రాజ్ కుమార్ రెడ్డి పాల్గొని సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, శివరాజ్, ఎం.సంతోష్, అశోక్, వెంకటరావు, నాగురావు, శ్రీనివాస్, ఆయా దేవాలయాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆర్మీకి ఎంపికైన యువకులను సన్మానించిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** ఇండియన్ ఆర్మీ, నేవి, టెరిటోరియల్ విభాగాలకు నారాయణపేట జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన పలువురు యువకులు ఆర్మీకి ఎంపికైన వారిని అలాగే దామర గిద్ద మండలానికి చెందిన టి.ఆనంద్, బి.రవికుమార్, వివేక్, ఊషప్ప, అనిల్ కుమార్, టి.శ్రీకాంత్, చింటు నాయక్, శ్రీకాంత్, కుమార్ గౌడ్, ఉషనప్ప, శివ, సిద్ధూ, యోగేష్, పవన్ కుమార్, రఘువర్ధన్ లను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి యువకులను ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో సన్మానించారు. దామరగిద్ద మండలానికి చెందిన యువకులు ఎంపిక కావడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, శివరాజ్, ఎం.సంతోష్, అశోక్, వెంకటరావు, నాగురావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గండేడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.వెన్నచేడ్ గ్రామంలో గ్రామంలో నిర్వహించిన బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ వెన్న ఈశ్వరప్ప హాజరై బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. భారతదేశ అభివృద్ధి కోసం బిజెపి కృషి చేస్తుంది అని, వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పని చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,ఓబీసీ మోర్చ పరిగి అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్,శ్రీను,నర్సింలు, జ్ఞానేశ్వర్,నవీన్,భరత్, మండల ఉపాధ్యక్షులు భద్రేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీపార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవం..



**మద్దూరు మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవా%శీ% మద్దూరు లో నిర్వహించు కున్నారు. ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో పార్టీ జండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా పార్టి నాయకులు మాట్లాడుతూ బీజేపీ పార్టీ దేశ అభివృద్ధికి పాటుపడుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నాను.

## కొన్నూరు లో ఘనంగా సీతారాములా కళ్యాణ వేడుకలు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల కొన్నూరు గ్రామం లో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయాలలో అధివారం శ్రీరామ నవమి సందర్భంగా హిందువుల ఆరాధ్య దైవం అయినా సీతారాములా కళ్యాణ వేడుకలు వైభవం గా నిర్వహించడం జరిగింది. కొన్నూరు గ్రామంలో గ్రామస్తులు మహిళలు అందరు కలిసి హనుమాన్ దేవాలయం లొ సీత రాముడు స్వామి వార్ల విగ్రహాలకు వేద మంత్రాలతో కన్నుల పండుగ కల్యాణ కార్యక్రమం నిర్వహించరు. భక్తులకు దేవాలయం కమిటీ సభ్యులు అన్నదానం చేశారు. అనంతరం స్వామివారి విగ్రహాలను గ్రామంలోని విధులలో భజనలతో శోభయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు..



**వెల్దండ**: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి . వీరబ్రహ్మేంద్రస్వామి. ఆలయంలో సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా. వేద మూర్తులైన బ్రాహ్మణులచే వేదమంత్రాల మధ్యన. ప్రకాష్ దంపతులు ఆంజనేయులు దంపతులు. రాజయ్య దంపతులు. మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో శ్రీనివాసచారి దంపతులు ఘనంగా నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ రెడ్డి. సంజీవ్ యాదవ్. రామకృష్ణ. కృష్ణయ్య. శేఖర్ రెడ్డి. యాదగిరి. వెంకటయ్య గౌడ్. శశిపాల్ రెడ్డి. కృష్ణారెడ్డి. రామాచారి. పాండు. శ్రీశైలం. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆట పాటల తో చిందులేసిన న్యూ బ్రిలియంట్ విద్యార్థులు.




**కోయిలకొండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కోయిల కొండలోని న్యూ బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు తమ పాటలతో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా న్యూ బ్రిల్యాండ్ కరస్పాండెంట్ రామ్ చందర్ మాట్లాడుతూ,గత కొన్ని సంవత్సరాలుగా కోయిలకొండ మండలంలో విద్య రంగంలో రాణిస్తూ న్యూ బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ అన్యువల్ డే సందర్భంగా విద్యార్థులకు ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అన్యువల్ డే ప్రోగ్రాంలో విద్యార్థులు తమ ఆటపాటలతో నృత్యాలు చేస్తూ ఉల్లాసంగా ఆలు పంచుకోవడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత. ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి
## యువ నాయకులు అజయ్ చవాన్



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి అని మహమ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు అజయ్ చవాన్ ఆదివారం విలేకరులతో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాల నుండి పరిగి నియోజకవర్గానికి మంత్రి పదవి లేక నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని అన్నారు. గత 35 సంవత్సరాల కిందట కమతం రాంరెడ్డి రెవెన్యూ మంత్రిగా పనిచేశారూ అప్పటినుండి ఇప్పటివరకు నియోజకవర్గానికి మంత్రి పదవి దక్కలేదు కావున ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే నియోజకవర్గ అభివృద్ధి ఎంతగానో జరుగుతుందని అన్నారు.

# అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణం

**- కళ్యాణం లో పాల్గొన్న ఎమ్మెల్యే మెగా రెడ్డి**





**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలో సీతారాముల కళ్యాణం జరిగింది మండలంలోని బుద్ధారం చాకలి పల్లి గోపాల్పేట గ్రామాల్లో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా సాంప్రదాయబద్ధంగా జరిగింది మండల కేంద్రంలోని శ్రీ శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణం లో ఎమ్మెల్యే మెగా రెడ్డి పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించారు అనంతరం కళ్యాణం లో ఎమ్మెల్యే దంపతులు కూర్చున్నారు లోక కళ్యాణం కోసమే సీతారాముల కళ్యాణం ఆదర్శమని తెలిపారు కళ్యాణానికి వందల సంఖ్యలో భక్తులు హాజరయ్యారు ఈ సందర్భంగా సింధు ఫోటో స్టూడియో యజమాని నిఖిల్ యాదవ్ భక్తులకు ఉచితంగా మజ్జిగ పానుకం మంచినీరు వితరణ చేశారు 1991-92 పదో తరగతి బ్యాచ్ కు చెందిన వారు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బి కోదండ రామన్ గౌడు ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు శివన్న లగిశెట్టి ప్రకాష్ హోటల్ కోదండం కాశీనాథ్ పార్థసారథి కొంకి వెంకటేష్ బాలరాజు సేవకుల సత్యనారాయణ శేఖర్ అడ్వకేట్ రాధాకృష్ణ తదితరులున్నారు మండల పరిధిలోని బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు సీతారాములవారికి దేవాలయం కమిటీ చైర్మన్ పెంటారావు పట్టు వస్త్రాలను సమర్పించారు బిల్లా కంటి పుల్లారావు ప్రదీప్ లు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామేశ్వరం శర్మ సీనియర్ అసిస్టెంట్ నగేష్ గ్రామస్తులు పాల్గొన్నారు చాకలి పల్లి గ్రామ శివారులో ఉన్న ఆలయంలో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.

## పేదలందరికీ సన్నబియ్యం: ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో పేదలందరికీ సన్నబియ్యం అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టింది అని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం గండీడ్ మండల పరిధిలోని పగిడ్యాల్,బల్సుర్ గొండ,కొండా పూర్, పంచాంగల్ తండా గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి,జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారం ఉన్న బిజెపి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంది అని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. యువకులు ప్రతి ఒక్కరూ రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత కరెంటు, రుణమాఫీ,రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేయడంతో పాటు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడానికి ఇందిరమ్మ కమిటీ ద్వారా త్వరలోనే నిరుపేదలైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత,మాజీ సర్పంచులు అనంత లక్ష్మారెడ్డి, పుల్లారెడ్డి,ప్రభాకర్ రెడ్డి,రాజు నాయక్,నాయకులు బాలయ్య,ఆశి రెడ్డి,ఆశన్న, మన్యపు రెడ్డి,కృష్ణారెడ్డి, చెన్నయ్య,కొట్య నాయక్, రవీందర్ రెడ్డి,టిక్యా నాయక్, తిరుపతయ్య, ఆంజనేయులు గౌడ్,వెంకటేష్ గౌడ్,దస్తయ్య,భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బట్టిలో కాలిపోతున్న కలప...అటు పక్క చూడని అధికారులు





**- ఏళ్ళ కొద్దీ ఏపుగా పెరిగిన చెట్లు ..**
**- బట్టిల పేరితో చెట్లు మాయం పర్యావరణాన్ని పాడు చేస్తున్న ఇటుక బట్టి వ్యాపారస్తులు**
**- అధికారుల కనుసైగలోనే తతంగమంటున్న ప్రజలు..**

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మానవ మనుగడకు చెట్లే జీవనాధారం. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత పర్యావరణాన్ని కాపాడటం కొరకు వన ప్రేమికులు ప్రతి రోజు ఏదో ఒక మొక్కను నాటుతూ పర్యావరణాన్ని సంరక్షిస్తున్నారు. గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనం నేటి ప్రభుత్వం పచ్చదనం స్వచ్ఛధనం అంటూ లక్షల్లో మొక్కలు మొక్కలు నాటుతున్న విషయం ప్రజలందరికీ తెలిసిందే . ఒక మొక్క నాటడం వల్ల ఏపుగా పెరిగి మన భవిషత్తు తరల వారికీ ఎంతో ఆక్సిజన్ అందించడమే కాకుండా వందల మంది ప్రాణాల కాపాడుతుంది. అలాంటి చెట్లను కొంతమంది . యదేచ్చగా నరుకుతూ వారి వ్యాపార సముదాయా లను నడిపించుకుంటున్నారు . బట్టీల పేరుతో ధగ్నం అవుతున్న కలప ఏళ్ల కొద్ది ఏపుగా పెరిగిన చెట్లు కొంత మంది ఇటుక బట్టీల యాజమాన్యలు వారీ అవసరాల వ్యాపార నిమిత్తం పెద్ద పెద్ద దుంగలను ఇటుక బట్టిలలో కాల్చివేస్తూ పర్యావరణానికి చిల్లు పెడుతున్నారు . ఈ తతంగం అంతా నారాయణపేట జిల్లా కేంద్రనికి చుట్టూ పక్కల గల ఇటుక బట్టీలలో గతకొన్ని రోజులుగా జరుగుతున్న వ్యాపారం , ధనార్జనే ధ్యేయంగా తమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. చెట్లను అధిక సంఖ్యలో నరికి వేయడంతో ఓజోన్ పొర దెబ్బతిని ఎండలు అధికంగా కొడుతున్నాయి అంటూ ఒకపక్క శాస్త్రవేత్తలు చెబుతూ ఉంటున్నారు. అయినా అవన్నీ తమకేం పట్టనట్టు ఆ ఇటుక బట్టీల వ్యాపారులు వ్యవహరిస్తున్నారు . పర్యావరణం పాడు చేస్తున్నారు! ఇటుక బట్టీల వ్యాపారులు తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన సంపాదిం చాలనే ఉద్దేశంతో పచ్చని చెట్ల దుంగలను అగ్నిలో బగ్నం చేస్తున్నారు. ఇతర పద్ధతిలో ఇటుకను కల్చడంతో ఎక్కువ సమయం ఖర్చు ఎక్కువ అనే ఉద్దేశంతో చెట్ల దుంగలతో ఇటుకను కల్చుతునారు. దీనితో జిల్లాలో అన్ని మండలాల్లోని పలు గ్రా మాల్లో అదే తంతు జిల్లా కేంద్రం కి ఉన్న చుట్టూ ప్రధాన రహదారి వెంట ఉన్న బట్టితో ప్రజలు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . ఈ బట్టి నిర్వాహకులు పొగ రోడ్డుపైకి చేరడం వల్ల ప్రయాణం చేసే ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . కన్నెత్తి చూడని అటవీ శాఖ అధికారులు. బట్టి నిర్వాహకులు అటవీ శాఖ అధికారులు ప్రోత్సహంతోనే చెట్ల దుంగలను కాల్చివేస్తున్నారని, మండల ప్రజలు తెలుపుతున్నారు. భారీ వాహనాలతో కలపను ఇటుక బట్టి లకు భాహిరంగంగానే తరలిస్తూ ఉంటే అటవీ శాఖ అధికారులకు కనపడటం లేదా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. కానీ అటవీ శాఖ అధికారులు మాత్రం తమకేం పట్టనట్టు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటో అని వాపోతున్నారు. దీనిపై కలెక్టర్ జిల్లా స్థాయి అధికారులు స్పందించి సమస్యను పరిష్కా రం అయ్యేలా పర్యావరణాన్ని కాపాడేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జన్మదిన వేడుకలు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల బీఆర్ఎస్ నాయకులు పులేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ల అధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా మర్రి జనార్దన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేశాడని నియాడారు. రాబోయ్యే రోజుల్లో కందనూలు గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి.. మాజీ మండల రైతు బంధు అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు తిరుపతి రెడ్డి, చీర్లం బాలస్వామి, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయక లు, కార్యకర్తలు ఉన్నారు. అలాగే హైదరాబాద్ లోని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని మండల బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు ముదావత్ రాము నాయక్, ముదావత్ వంశీ నాయక్, మాజీ సర్పంచ్ లింవ్యానాయక్లు గిరిజన యువకులతో కలిసి ఆయనతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు.

## పాలెం లో వైభవంగా సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మేల్ మంగా సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి సదర్భంగా ఆదివారం నాడు ఆలయంలో సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేద మంత్రోచరణల మధ్య శాస్త్రోక్తంగా జరపిన్నట్లు ఆలయ వంశపారపర్య ధర్మకర్త మనుసాని విష్ణుమూర్తి,ఆలయ కార్యనిర్వాణాధికారి సి. హెచ్. రంగారావు లు తెలిపారు. కళ్యాణంలో పాల్గొన దంపతులకు కళ్యాణ దాతలకు స్వామి అమ్మవారి శేష వస్త్రాలు,తలంబ్రాలు ప్రసాదాలు అందజేసిన్నట్లు తెలిపారు. పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు ప్రత్యేకంగా ప్రసాదల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో అర్చకులు జయంత్ కుమార్, శుక్ల, చక్రపాణి, సిబ్బంది ఆర్. శివకుమార్,మాజీ ధర్మకర్తలు,మాజీ సర్పంచులు,గ్రామ ప్రజలు. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి జెండా ఆవిష్కరణ..



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఆదివారం బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల అధ్యక్షులు కురిమిద. యాదగిరి .ఆధ్వర్యంలో బిజెపి జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 1980 ఏప్రిల్ ఆరవ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగిందని నాటి నుండి నేటి వరకు నేషన్ ఫస్ట్ ఫార్టీ సెకండ్ సెల్ఫ్ లాస్ట్ అనే నిదానంతో ముందుకు వెళుతూ అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆధారంగా పనిచేస్తూ రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమై నేడు. 15 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నామంటే. కోట్లాదిమంది కార్యకర్తల నిబద్ధత అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి తాలూకా ఇన్చార్జి శేఖర్ రెడ్డి. సింగిల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి. నాయకులు. మాజీ ఎంపీటీసీ సభ్యులు. జంగయ్య యాదవ్. తాడికొండ కృష్ణారెడ్డి.గుద్దేటి రామస్వామి. శ్రీశైలం ముదిరాజ్. విష్ణు గౌడ్. కొండల్ ముదిరాజ్ .శ్రీనివాస్ రెడ్డి. వెంకటయ్య. కుమార్ కేంచ రమేష్ ముదిరాజ్. మసిగుండ్ల దశరథం. శ్రీశైలం ఉడుత గంగాపురం యాదగిరి. దేవేందర్ ముదిరాజ్. గంగాపురం రమేష్. చింతపల్లి జంగయ్య. అనిల్ .సుధా కుమార్. కొప్పు గెలువయ్య . మల్లేష్. వెంకటేష్. రాము.తదితరులు పాల్గొన్నారు.

### కామన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణనికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల కేంద్రంలోని శ్రీ శివాంజనేయ షిరిడి సాయి దేవాలయ ప్రాంగణంలో ముడా ద్వారా మంజూరైన రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించే కామన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆదివారం దేవరకద్ర శాసన సభ్యుడు జి. మధుసూదన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కార్యదర్శి విజయ్ మోహన్ రెడ్డి, దేవరకద్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫీ అహ్మద్, మదనపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి.శేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఇ. బాలన్న, దశరథ్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, వేగనాథ్, బి. రవీందర్ రెడ్డి, చిన్నారెడ్డి, కె. శ్రీనివాసులు, ప్రశాంత్ రెడ్డి,బి. రాజ వర్ధన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

### అడ్డాకులలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండలంలో బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో బీజేపీ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గట్టు మల్లేష్, అడ్డాకుల మండల బీజేపీ అధ్యక్షుడు రమేష్, చెన్నగౌడ్, సురేందర్ రెడ్డి, అరవింద్, రవి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరామునికి నెయ్యితో నైవేద్యం.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** తిరుమలపూర్ గ్రామ పంచాయతీ లోని నర్సంపల్లితాండా లో హనుమాన్ దేవాలయంలో శ్రీరామునికి నెయ్యితో నైవేద్యం,భోఘ్ గిరిజన సంప్రదాయం ప్రకారం పూజ చేశారు.

### ఘనంగా శ్వేతా విద్యా మందిర్ హైస్కూల్లో సిల్వర్ జూబ్లీ




**కోయిలకొండ మెజర్ న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామ పంచాయతీలోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ (ఆన్యువల్ డే )ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి మాట్లాడుతూ, విద్యార్థులు ఆటపాటలతో చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయని ఆయన తెలియజేశారు . విద్యార్థులు పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావడం జరిగిందని ఆయన సూచించారు. అదేవిధంగా శ్వేత మందిర్ హై స్కూల్ లో చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాలలో స్థిరపడి ఉన్నారని ఆయన తెలిపారు. సిల్వర్ జూబ్లీ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూహారా, శ్వేతా విద్యా మందిర్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

- పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు
- వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు
- భక్తులకు తలంబ్రాల ముత్యాల వితరణ, అన్నదాన కార్యక్రమం





**మక్తల్ మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో వద్ద రామ్ లీలా మైదానంలో వేలాదిమంది భక్తుల మధ్య స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త ప్రాణేషాచారి అర్చక దంపతులు సీతారాముల కళ్యాణం జరిపించగా ఉడిపి పెజావర మఠం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ధర్మ ప్రచారక్ విద్వాన్ రాఘవేంద్ర ఆచార్య వేదమంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లలిత దంపతులు, బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణ రెడ్డి మంజుల దంపతులు, దామోదర జువెల్లర్స్ యజమాని తాళంపల్లి రమేష్ దంపతులు శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాజాబజంత్రీల మధ్య రామ్ లీలా మైదానానికి ఊరేగింపుగా పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు తీసుకువచ్చి అర్చకులకు అందజేశారు. అదేవిధంగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతాదయాకర్ రెడ్డి పంపించిన కళ్యాణ మహోత్సవానికి స్వామివారికి పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. రామ్ లీలా మైదానం లో జరిగిన కళ్యాణ మహోత్సవం వేడుకలకు వేలాది మంది భక్తులు తరలి వచ్చి తిలకించారు. వేద పండితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య రాముల వారి కల్యాణ వైభోగం కన్నుల పండువగా సాగింది. సందర్భోచితంగా విద్వాన్ రాఘవేంద్ర ఆచార్య రామాయణ ఇతిహాసాలను ఘట్టాలను భక్తులకు వివరించారు. రాములవారి 14 ఏళ్ళ అరణ్యవాసం ఆ తరువాత పట్టాభిషేకం రాజ్య పాలన వంటి అంశాలను వివరించారు. రాముడు జన్మించిన అయోధ్య నగరంలో 500 ఏళ్ల తర్వాత రామ మందిరం నిర్మాణం పూర్తి చేసుకొని బాల రాముడు విగ్రహ ప్రతిష్టాపన వేడదుకలు శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా అయోధ్యలో అదేవిధంగా భద్రాచలం లో మాదిరిగా మక్తల్ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కిష్కిందాపురి రామ్ లీలా మైదానంలో అత్యంత వైభవంగా సీతా రాముల కళ్యాణ మహోత్సవం జరుగుతోందని అన్నారు. ధర్మాన్ని కాపాడండి అది మిమ్మల్ని కాపాడుతుందని ఆయన సూచించారు. ప్రతి రోజు ఎంతో శక్తివంతమైన శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే 13 అక్షరాల మహా మంత్రాన్ని జపించాలని రాఘవేంద్ర ఆచార్య సూచించారు. ఆంజనేయ స్వామి దేవాలయాన్ని విధిగా సందర్శించుకోవాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేని జాంబవంతుల వారిచే ప్రష్టించచబడిన శ్రీ (పశ్చిమముఖ) శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం మక్తల్ పట్టణంలో ఉండడం అందరి అదృష్టమని అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా అందరు సుభిక్షంగా ఉండాలని అందుకు శ్రీరామచంద్ర ప్రభువుల ఆశీర్వాదం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ భాజపా రాష్ట్ర నాయకులు కొండయ్య, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గవినోళ్ళ రాధా లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా, రాజుల ఆశిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొత్తకోట సిద్ధార్థ రెడ్డి, కట్ట సురేష్ కుమార్, కోళ్ళ వెంకటేష్, బి.గణేష్ కుమార్, బోయ రవికుమార్, కావలి తాయప్ప, కావలి శ్రీహరి, పసుల రంజిత్ రెడ్డి, భాజపా నాయకులు దేవరింటి నరసింహారెడ్డి, కర్ని స్వామి, బాల్చేడ్ మల్లికార్జున్, బి .రాజశేఖర్ రెడ్డి, రాజాగౌడ్, ఆలయ మేనేజర్ శ్యాంసుందర్ చారి, సిబ్బంది అరవింద చారి, కుమ్మరి శ్రీనివాస్, విహెచ్, జరంగ్ ధళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. శ్రీరామనవమి సీతారాముల కల్యాణం సందర్భంగా స్థానిక ఎస్సై వై.భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా సంగంబండ కు చెందిన గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి మంజుల దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

# క్రీడలను- క్రీడాకారులను ప్రోత్సహించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

- నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి
- రిలయన్స్ క్యాంప్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానం చేసిన ఎమ్మెల్యే




**నాగర్ కర్నూల్ రురల్ మేజర్ న్యూస్ :** క్రీడాకారులను ప్రోత్సహించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. గత మూడు రోజులుగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా బాలుర పాఠశాల మైదానంలో క్యాంప క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ క్రికెట్ టోర్నమెంట్లో నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుంచి 20 జట్లు పాల్గొనగా ఫైనల్ లో నాగర్ కర్నూల్ జట్టు-తెలకపల్లి జట్ల పోటీ కొనసాగగా ఇందులో నాగర్ కర్నూల్ జట్టు తెలకపల్లి జట్టుపై విజయం సాధించింది. ఈ క్యాంప క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేయడానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడానికి సీఎం కప్పు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. త్వరలో నియోజకవర్గానికి ఒక స్టేడియం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. యువకులు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామంతో పాటు క్రీడలలో కూడా పాల్గొనాలని అన్నారు. సెలవు రోజులలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన టోర్నమెంట్ నిర్వాహకుడు క్యాంప ఎన్ ఎస్ కే డి అధినేత హౌదేకర్ నవీన్ ను అభినందించారు. విజేతలు గా నిలిచిన నాగర్ కర్నూల్ జట్టుకు విన్నర్ ప్రైజ్ గా 20 వేల రూపాయలు మరియు విన్నర్ కప్పును ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమణారావు, కొండ నగేష్, కోటయ్య , కౌన్సిలర్లు ఎండి నిజాముద్దీన్, శ్రీనివాసులు, జక్కా రాజు తదితరులు పాల్గొన్నారు. క్యాంప క్రికెట్ టోర్నమెంట్ కు విజయవంతంగా నడవడానికి సహకరించిన నాగర్ కర్నూల్ సీనియర్ క్రీడాకారులు పెద్ది సతీష్, ఎండి కాజా, సురేష్ కామెంట్ రైటర్ సచిన్ సచిన్ క్యాంప క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకుడు హౌదేకర్ నవీన్ అభినందించాడు.

## అడ్డాకుల లో ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం



**అడ్డాకుల,మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండలంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని మేళా తాళాలు, వేదమంత్రోచరణలు, ఆధ్యాత్మిక శోభ తో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేక మండపాలను చేశారు. దేవాలయాలను విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. అడ్డాకుల మండల కేంద్రంలో సీతారామ, లక్ష్మణ,హనుమ విగ్రహాలను ఊరేగింపుగా దేవాలయానికి తీసుకువచ్చారు. అనంతరం వేద పండితులు చంద్రశేఖర్ స్వామి, రాజేష్ ల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో దేవరకద్ర శాసనసభ్యుడు జి మధుసూదన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని కందూరులో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి దంపతులు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగిరెడ్డి దంపతులు సీతారాముల కల్యాణ మహోత్సవానికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. సీతారాం పల్లి లో ప్రత్యేక మండపంలో ఏర్పాటు చేసిన కళ్యాణ మహోత్సవాన్ని శాఖపూర్ పరిసర గ్రామాల ప్రజలు తిలకించి భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. సీతారాం పల్లి లో నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కళ్యాణ మహోత్సవంలో మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం



**కోయిలకొండ మెజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ని శ్రీరామకొండ క్షేత్రం పైన శ్రీరాముల వారి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.సీతారాముల కళ్యాణం ఉత్సవంలో పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, విశ్వ జిత్ రెడ్డి కళ్యాణంలో పాల్గొన్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు ఎమ్మెల్యే దంపతులు సమర్పించారు. అదేవిధంగా సీతారాముల ను పట్టు వస్త్రాలతో ఘనంగా అలంకరణ చేసి ఆలయ అర్చకులు రాఘు రామ చారి ,రాఘవేందర్ రావు కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రోజా జగన్ గౌడ్, పీ .శేఖర్ ,రవి నాయక్, రామస్వామి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్రమ్ గౌడ్, రవి యాదవ్ , విట్టల్ నాయక్,. భాస్కర్ నాయక్, సంగా నో ని నిపల్లియాదయ్య, ఆలయ నిర్వాహకులు. వెంకట్ నారాయణ. మనోజు .శ్రీనివాసులు. రాములు. లక్ష్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండల పరిధిలోని బోయలకుంటలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నరసింహులు , సామాజిక వేత్త, నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రాజెక్ట్ చీఫ్ , చర్లపల్లి మాజీ వార్డ్ మెంబర్ తల్లోజి భాస్కరాచారి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామాలయం దేవాలయం లో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో నీలహాల్లి గ్రామ పరిధిలో శ్రీ రామాలయ దేవాలయం శ్రీశ్రీశ్రీ అవధూత రామాలయ దేవస్థానం నందు శ్రీశ్రీశ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలో మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర్లు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో నీలహల్లి గ్రామ పెద్దలు వీరారెడ్డి బోయ హన్మంతు, మాజీ ఎంపీటీసీ బోయ ఈరన్న, సిద్దరామప్ప,ప్రభాకర్ రెడ్డి, విజయ్ గౌడ్, జగన్, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న

### జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవస్థానం నందు 1వ వార్డ్ నది అగ్రహారం శ్రీశ్రీశ్రీ అవధూత రామాలయ దేవస్థానం నందు రాంనగర్ కాలనీలోని శ్రీ రామాలయం నందు శ్రీశ్రీశ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత. మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అతిథులను నిర్వహకులు, కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు, సీనియర్ పట్టణ, ఆయా మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** చేపల వేటకు వెళ్లి చెరువులో మునిగి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన మరిపల్లి కేశవులు(46)గ్రామ శివారులో గల ఉంగరం చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందినట్లు,ఆదివారం కేశవులు కుమారుడు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న

### జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓబులోనిపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు శ్రీశ్రీశ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. సరితకు నిర్వహకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఘనంగా సన్మానించారు అనంతరం సరిత మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,పటేల్ శ్రీనివాసులు,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, ఓబులోనిపల్లి పరుశరాముడు, పాతపాలెం ఆనంద్ గౌడ్, ధరూర్ రవి,అయ్యప్ప, జమ్మన్న,నర్సింహులు, సవారన్న,భీమేష్ తదితరులు ఉన్నారు.

### అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాఘవపూర్ గ్రామంలో డొప్ప వెంకటమ్మ(65) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలలో హాజరైన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గంలోని శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీరాములు దేవాలయం ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మల్దకల్ మండలం పరిధిలోని తాటికుంటి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై స్వామివారి కి ప్రత్యేక పూజ నిర్వహించి ఆ సీతారాముల ఆశీస్సులను పొందడం జరిగినది. గట్టు మండల పరిధిలోని తుమ్మల చెరువు గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకలు ఎమ్మెల్యే పాల్గొని స్వామివారి కళ్యాణోత్సవాన్ని వీక్షించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులను పొందడం జరిగింది. ధరూర్ మండల పరిధిలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం వేడుకలలో ధరూర్ మండల కేంద్రము మరియు ధరూర్ మండల పరిధిలోని బూరెడ్డిపల్లి గ్రామాలలో దేవాలయాల నందు నిర్వహించిన సీతారాముల కళ్యాణం వేడుకలలో ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరామనవమి' హిందువులకు ఒక ముఖ్యమైన పండుగ. శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతాయుగంలో జన్మించాడు. ఆ మహనీయుని జన్మ దినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. తండ్రి మాట జవదాటని వాడు. నిత్యము సత్యము పలికేవాడు. హిందూ మతానికి చెందిన వారు కాకపోయినా కూడా వారికి కూడా శ్రీరామచంద్రుడి గురించి తెలిసే ఉంటుంది. భక్తులు అమితమైన భక్తిశ్రద్ధలతో శ్రీరామచంద్రుడిని కొలుస్తారు. శ్రీరామనవమిని ప్రతి సంవత్సరం వేడుకగా జరుపుకుంటారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో వివిధ ఆచారాలను పూజలను పాటిస్తూ శ్రీరామచంద్రుడి పేరును జపిస్తూ ఈ పండుగను జరుపుకుంటారు. ప్రతి గ్రామంలో దేవాలయం దగ్గర గ్రామ ప్రజలు సీతారాముల కళ్యాణం వీక్షించడానికి అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది ప్రతి గ్రామంలో అంగరంగ వైభవంగా దేవాలయాలు అలంకరించి కళ్యాణం కమనీయం విధంగా ఆ సీతారాములు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. మనము ఏ శుభకార్యం చేసిన ముందుగా నా సీతారాములు పూజించడం జరుగుతుంది. నూతన వధూవరులను సీతారాములు ఉన్నారని ఆశీర్వచనం జరుగుతుంది అనునిత్యం ఏదో ఒక సమయంలో నా సీతారాములు కలుసుకోవడం జరుగుతుంది. మగ పిల్లవాడు శ్రీరాముడు వంటి కావాలని అంటారు ఆడపిల్లను సీతాదేవి వల్ల ఉండాలని జరుగుతుంది వీరిద్దరూ సీతారాములు లోకానికి ఆదర్శ దంపతులుగా నిలవడం జరిగాయి. ఆ సీతారాముల ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజకవర్గం అన్ని రంగాలలో రైతులు పాడి పరిశ్రమ, విద్యా, వైద్య, అన్ని రకాల వ్యాపార సంస్థలు దినదిన అభివృద్ధి చెందాలి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగినది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు మధుసూదన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, విజయ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవోపేదముగా సీతా రామచంద్రస్వామి కళ్యాణోత్సవము





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రము ఆంజనేయ స్వామి ఆలయం ముందు. సీతా రాములవారి.కళ్యాణం కన్నులపండుగగా.జరిగింది. అదేవిధంగా మరియు.మండల పరిధిలోని.పుట్టపల్లి క్వకుంట్ల. ఇలా.వివిధ గ్రామాల లో ఘనంగా. సితరములవారి కళ్యాణోత్సవం ఘనంగా జరుపుకున్నారు .చిన్న రాజమూర్ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు శ్రీ రాములోరి కళ్యాణం అట్టహాసంగా వైభోపీతంగా పెళ్లికి ఆకాశమంత పందిరి గట్టి రంగ రంగ వైభవంగా కార్యక్రమం భద్రత ఏర్పాట్లు కార్యక్రమంలో పాల్గొన్న జికేఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ కోన రాజశేఖర్ మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల పరిధిలోని చిన్న రాజమూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి టెంపుల్ దగ్గర ఆదివారం నాడు సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. రాష్ట్ర మేదరి సంఘం ప్రధాన కార్యదర్శి జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్. మాట్లాడుతూ కనీవినీ ఎరుగని రీతిలో ఆంజనేయ స్వామి టెంపుల్ ఆవరణలో ఆలయ అర్చకులు గ్రామస్తుల సహకారంతో శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసి సీతారాములకు కొత్త బట్టలతో కళ్యాణం జరిపించారు. ఎక్కడ చూసినా రామ రామ అనే శబ్దముతో ఆంజనేయ స్వామి గుడిలో భగవాన్ నామ సంకీర్ణం అంటే భక్త వసంత భక్తులు కిటకిటలాడింది. అర్చకులు హెూమముతో సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల కళ్యాణంలో భాగంగా కళ్యాణోత్సవం ప్రత్యేకంగా సీతారాముల వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రామా చారి. ఆలయ చైర్మన్ రాఘవేంద్ర చారి.హన్మేషాచారి .భీమాచారి . ఆనంద చారి .వినోద్ శర్మ రామ శర్మ . గద్మలి రాజేందర్ సైబ శ్రీనివాస్ . రమేష్, చింటూ ,ఆంజనేయులు, పవనమాచారి మరియు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన, వీధి వీధిన భారతీయ జనతా పార్టీ వికసించాలి



**గద్వాల మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గద్వాల పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయం డికె. బంగ్లా లో బిజెపి జెండా ఎగురవేసిన జిల్లా అధ్యక్షుడు టి. రామాంజనేయులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఎందరో త్యాగధనుల పోరాటాల వలన భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందని, గ్రామ గ్రామాన, వీధి వీధిన భారతీయ జనతా పార్టీ వికసించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లు డికె. స్నిగ్దా రెడ్డి,రవి కుమార్ ఎక్బోటే,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు,జయలక్ష్మి,రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతీ, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, ఓబీసీ జిల్లా మోర్చా అధ్యక్షుడు దేవా దాస్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు మళ్ళెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి,ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహ ,బిజెపి నాయకులు అనిల్, ఢిల్లీ వాలా క్రిష్ణ, బలిగేరా నల్లా రెడ్డి,మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# వాల్మీకి మహర్షి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల మండల పరిధిలోని తుర్కోనిపల్లి గ్రామంలో శ్రీశ్రీ వాల్మీకి మహర్షి నూతన విగ్రహా ఏర్పాటు ఆవిష్కరణ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి రాజవంశీయులు డాక్టర్ సుహాసిని రెడ్డి విక్రమ్ సింహ రెడ్డి తో కలిసి హెూమ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరిని గ్రామ మాజీ సర్పంచ్ గీత వెంకటపతి నాయడు గ్రామస్థులతో కలిసి ఘన స్వాగతం పలికి అనంతరం సన్మానించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, వాల్మీకి బోయ సంఘం తాలుకా అధ్యక్షుడు చిన్న పాడు ఆంజనేయులు,మాజీ అధ్యక్షుడు కోటేష్,గట్టు కృష్ణ, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,బాలకృష్ణ నాయుడు,ఎల్లప్ప, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి,అల్వాల రాజశేఖర్ రెడ్డి, డిటిడిసి నర్సింహులు,పులిపాటి వెంకటేష్,పటేల్ శ్రీనివాసులు,పాతపాలెం ఆనంద్ గౌడ్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,ఎల్కూర్ తిమ్మప్ప, జంగం శేఖరయ్య,దడవాయి నర్సింహులు, అగ్గి రాముడు, మదిలేట్టి,జగదీష్,బోజ్జన్న గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# జాతీయస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు..





**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** ఈనెల 8వ తేదీ 12వ తేదీ వరకు ఒడిస్సా రాష్ట్రంలో జరిగే 39వ జాతీయస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ బాలబాలికల ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర స్థాయి బాలుర జట్టుకు మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మహమ్మద్ నవాజ్, సాయి వివేక్ లో ఎంపికైనట్లు మహబూబ్ నగర్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పి. రంజిత్ కుమార్ రెడ్డి, డా. మహమ్మద్ జియావుద్దీన్ తెలిపారు. రాష్ట్రస్థాయి హ్యాండ్ వాల్ పోటీలలో క్రీడా నైపుణ్యాలను కనబరిచి తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ బాలుర జట్టుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. మొహమ్మద్ నవాజ్ లిటిల్ స్కాలర్స్ పాఠశాల, సాయి వివేక్ కేంద్రీయ విద్యాలయాల పాఠశాల విద్యార్థులనీ తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం నిర్వాహక కార్యదర్శి మహమ్మద్ అహ్మద్ హుస్సేన్, శిక్షకుడు జె.ప్రదీప్, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎల్. ప్రణయ్, సీనియర్ హ్యాండ్ బాగ్ క్రీడాకారులు అభినందించారు.

సూర్య
www.suryaa.com

సోమవారం
7 ఏప్రిల్ 2025

## శ్రీ శ్రీ శ్రీ సీతారాములు ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూరెడ్డి పల్లి గ్రామాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పురస్కరించుకుని గ్రామంలో ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి ఊరేగింపు ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు చంద్రశేఖర్, గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేపల వలలో చిక్కుకుని చెరువులో మునిగి వ్యక్తి మృతి



**రేవల్లి మేజర్ న్యూస్ :** చేపల వలలో చిక్కుకుని చెరువులో మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన తల్పునూర్ గ్రామంలో జరిగింది. రేవల్లి ఎస్ ఐ రాము తెలిపిన వివరాల మేరకు తల్పునూర్ గ్రామానికి చెందిన ఎలాకాయల బాలరాజు 59 సం ఎఎ ల వ్యక్తి కుటుంబ పోషణ కోసం చేపలు పట్టడం,వ్యవసాయం చేస్తూ జేవిస్తున్నాడు. ఎప్పటి లాగె శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఉన్న కుమారుడు మహేష్ కి చెప్పి బయటికి వెళ్లడం జరిగింది.రాత్రి అయినా ఇంటికి రాకపోవడం తో కుటుంబసభ్యులు రాత్రి అంతా ఊర్లో మరియు తుడుకుర్తి దర్గా జాతర కి వెళ్ళి ఉంటాడేమో అని అక్కడికి వెళ్ళి కూడా వెతికితే రాత్రి కనపడలేదు.ఆదివారం ఉదయం చేపల వేటకు పోయి ఉంటాడేమో అని వెత్తుకుంటూ తల్పునూర్ శివారు లో గల చిత్తేన చెరువు లోకి వెళితే చెరువు మద్యలో తల బాగం కనపడగా గ్రామస్తుల సహకారం తో దగ్గరికి వెళ్ళి చూస్తే బాలరాజు కు చేపల వల చుట్టకొని ఉన్నది, వెంటనే అతనిని ఒడ్డుకు తీసకొచ్చి చూడగా అప్పటికే బాలరాజు చనిపోయి ఉన్నాడని మృతుని తమ్ముడు తిరుపతయ్య పిర్యాదు చేసాడని, అతని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ ఐ రాము తెలిపారు. మృతుడు బాలరాజు కు ఇద్దరు బార్యాలు ఉన్నారని. మొదటి భార్యకు ఇద్దరు కూతుర్లు ఉంటే వాళ్ళకి పెళ్ళిలు అయిపోయాయి వాళు వేరేగా రేవల్లి లో నివసిస్తున్నారు.రెండవ భార్య కి ఒక కొడుకు ఒక కూతురు, రెండో భార్య కూడా కొంత కాలం క్రితం ఆరోగ్యం బాగలేక ఇంట్లో నుండి వాళ్ళ తల్లి గారి గ్రామం తుడుకుర్తి వెళ్ళి పోయి అక్కడే ఉంటుంది. కానీ వారి ఇద్దరి పిల్లలతో బాలరాజు తల్పునూర్ లోనే జీవనం కొనసాగిస్తున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

## శ్రీ భ్రమరాంబ ఆలయంలో అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని శ్రీ భ్రమరాంబ అమ్మవారి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పోకల శ్రీధర్ సతీమణి లక్ష్మి స్వామివారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, ఆభరణాలు, సమర్పించారు కళ్యాణం సందర్భంగా ఎదురుకోళ్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా సామాజిక కార్యకర్త సాధే రాజు తన సొంత ఖర్చుతో 2000 మందికి అన్న వితరణ చేశారు. పట్టణంలోని భక్తులు సీత రాముల కళ్యాణం తిలకించడానికి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. వేద పండితులు ఉదయ్ శర్మ సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు అనంతరం కళ్యాణానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో భ్రమరాంబ గుడి ప్రధాన కార్యదర్శి సతీష్. కోశాధికారి శ్రీధర్. కమిటీ సభ్యులు అంగి రేకుల శ్రీనివాసులు. ఆకుల వెంకటేష్. శ్రీనివాసులు. అంగిరేకుల గోపాల్. బిక్షపతి. పవన్. మహిళా కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలో గల పలు గ్రామాలలో ప్రధాన ఆలయాల్లో సీతా రాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.పోమాల గ్రామంలో శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర)సందర్భంగా శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆలయ ధర్మకర్త శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు.

## ఘనంగా శ్రీరామనవమి పర్వదినం

**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో ఆదివారం నాడు శ్రీరామనవమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు, పదర మండల కేంద్రంలో నీ శ్రీ రామాలయంలో, వంకేశ్వరం, మద్దిమడుగు తదితర దేవాలయాల్లో సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించారు, ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి తదితరులు ఉన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో ని శ్రీ సీతారామస్వామి దేవాలయంలో రాములవారి కళ్యాణం సందర్భంగా దేవాలయం వద్ద సీతారాముల కళ్యాణం అనంతరం టిటిడి ఫంక్షన్ హాల్లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమం మున్నూరు కాపు కుటుంబ సభ్యుల విరాళాలతో గత సంవత్సరం నుండి ఈ అన్న ప్రసాద కార్యక్రమాన్ని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సంవత్సరం 6,500 మంది భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేసినట్లు మున్నూరు కాపు సంఘం సభ్యులు తెలిపారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి ఆయన సతీమణి సరిత మరియు ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం అందించడం జరిగింది. ప్రతి సంవత్సరం రాములవారి కళ్యాణ సందర్భంగా మున్నూరు కాపు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించుకుంటామని కమిటీ సభ్యులు తెలియజేశారు.

## అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవ కరపత్రం విడుదల చేసిన డాక్టర్ అనురాధ.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవ కరపత్రంను ఆదివారం డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట శాసనసభ్యులు సతీమణి సిబిఎం ట్రస్ట్ చైర్పర్సన్ చిక్కుడు అనురాధ ఆదివారం అచ్చంపేట మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు తో కలిసి అంబేద్కర్ 134వ జయంతి కరపత్రం విడుదల చేశారు, ఈ సందర్భంగా చిక్కుడు అనురాధ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు మన అచ్చంపేటలో అంబేద్కర్ చౌరస్తాలో గత 40 సంవత్సరాల నుండి ఏర్పాటు చేయడం జరిగిందని, అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తా లో జరిగే ఉత్సాహాలు ఘనంగా జరిపించాలని అంబేద్కర్ సంఘం నేతలకు సూచించారు ఈ కార్యక్రమంలో పాతుకుల శ్రీశైలం అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు ఎంపీపీ అచ్చంపేట భర్త లోక్య నాయక్ మాజీ ఎంపీపీ రామనాథం, మాజీ సర్పంచ్ హరిచంద్ర, బిసమల్ల ఆనంద్, కౌన్సిలర్లు సునీత, రాములు, రాఘవులు, కుంద మల్లికార్జున, రాజగోపాల్, కొంకి విజయ్, మండారి పర్వతాలు, తిరుమల, పరమేశ్వర్, మీసాల ప్రభాకర్,, రాజు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవంను ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సీతారామ స్వామి ఆలయంలో నిర్వాహకులు ఆలయంలో విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఆరోజు ఉదయం ఆలయంలో శ్రీ సీతారామస్వామి లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు.మోడీ మనోహర్ రాజు కుమారుడు పట్టు వస్త్రాలను మోసుకొచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ సీతారామ కళ్యాణ ఉత్సవంలో వేద పండితులు వేదమంత్రాలతో పూజలు చేశారు. కళ్యాణ మహోత్సవంలో ఒగ్గు పాండు దంపతులు, కేజీ అనిల్ కుమార్ రెడ్డి దంపతులు, నాగార్జున కుమార్ దంపతులు కూర్చొని పూజలను నిర్వహించారు. శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. సీతారాముల కళ్యాణం అనంతరం చేనేత పారిశ్రామికవేత్త మహంకాళి శ్రీనివాసులు, మహంకాల గంగాధర్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాదం కావించారు. శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవ నిర్వాహకులు మోదీ మనోహర్ రాజు,క్యామ భాస్కర్, వెంకట్ రెడ్డి, తోకలి రమేష్, కొంగరి భాస్కర్, పబ్బతి వెంకటస్వామి, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా కొండారెడ్డిపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయములో సీతారాముల కళ్యాణోత్సవాన్ని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కె వి ఎన్ రెడ్డి దంపతులు సీఎం సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డి స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. వేద పండితుల మంత్రోచ్ఛ రణాలతో భక్తజన సందోహం మధ్యన మేళ తాళాలతో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపారు. శ్రీరామనవమి సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగా మండల కేంద్రంలోని శ్రీ గెల్వాలాంబ మాత ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నిజాంబాద్ గ్రామంలో వెలసిన శ్రీ రామ పాదాన్ని పురస్కరించుకొని శ్రీరామ నవమి సందర్భంగా గత సంవత్సరం మాదిరిగా చత్రపతి శివాజీ మహారాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ సీతారామ కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా చూడముచ్చటగా జరిపారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కల్యాణానికి విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సురేందర్ రెడ్డి వేమారెడ్డి లాలు యాదవ్ కృష్ణారెడ్డి గెలువలాంబ మాత ఆలయ కమిటీ చైర్మన్ శేఖర్ వెంకటస్వామి సుమన్ చక్రవర్తి బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఖానాపురం భాస్కర్ బాలరాజ్ సురేష్ సాయి శ్రీధర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపురంలో 100 ఇండ్లలో సత్యసాయి జ్యోతిర్మయి కార్యక్రమం



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలలో భాగంగా నాగర్ కర్నూల్ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నాగర్ మండల పరిధిలోని శ్రీపురం గ్రామంలో 100 ఇండ్లలో ప్రత్యేకంగా సోమవారం నాడు సాయంత్రం ఐదున్నర గంటలకు ఇంటింటి జ్యోతిర్మయి దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి వస్తున్న సత్యసాయి భక్తులచే ప్రత్యేకంగా సామూహిక భజన శ్రీపురంలోని తిరుపతయ్య గారింట్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం శ్రీపురం లోని వంద ఇండ్లలో ఇంటింటి జ్యోతిర్మై దిపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుతెలిపారు. కావున ఈ ప్రాంత సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకు పాత్రులు కాగలరని కోరారు. వివరాలకు 9441303182 లో సంప్రదించాలన్నారు.

## 23 తారీకు నాడు పూలే అంబేద్కర్ జాతరను జయప్రదం చేయండి



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ మీటింగ్ హాల్లో కళాకారుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా డాక్టర్ గుడిపల్లి రవినీ కళాకారులు సన్మానించారు. అనంతరం డాక్టర్ గుడిపల్లి రవి మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమమైన, తెలంగాణ పోరాటమైన, పాటల ద్వారానే విజయాన్ని సాధించాయని, అదేవిధంగా పూలే అంబేద్కర్ ఆలోచన విధానం విజయవంతం కావాలంటే, బహుజన రాజ్యాధికారం రావాలంటే దళిత బహుజన కళాకారులే ముఖ్య భూమిక వహించాలని 14 నుంచి 23 వ తారీకు వరకు ప్రతి ఊర్లో పూలే అంబేద్కర్ జాతరను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఫూలే అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రతి గడపగడపకు తీసుకు పోవాలంటే కవులు కళాకారులు కొత్త పాటలను తయారు చేసి పాడాలని అన్నారు. దళిత బహుజన వాదులు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, విద్యావంతులు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి అంతటి కశన్న, వై. నిరంజన్, డప్పు లక్ష్మణ్, జయప్రకాష్, %ూని% గౌడ్, కొమ్ము ఉదయ్ కుమార్, బోనాసి రాజ్, సుల్తాన్, రాము స్వేరో, శ్రవణ్, డప్పు రవి, డప్పు హుస్సేన్, సాయిరాం, తదితరులు పాల్గొనారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని ఆయా గ్రామాలలోని ప్రధాన ఆలయాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. దమగ్న పూర్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కల్యాణంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామిని ఎమ్మెల్యే జిఎంఆర్ దర్శించుకున్నారు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం వేద పండితులు భక్తిశ్రద్ధలతో జరిపించారు. స్వామివారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి భక్తులు తరించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో ప్రధాన ఆలయాలలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించి భక్తులకు అన్నదానాలు చేశారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం తోపాటు ఆయా గ్రామాలలో 45వ బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని బీజేపీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు బిజెపి జెండా ఆవిష్కరించారు. నిరుపేదలకు గత ఐదు సంవత్సరాల నుంచి ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి నంబిరాజు మాట్లాడుతూ 1985లో ఆవిర్భవించిన బిజెపి పార్టీ రెండు ఎంపీ స్థానాల నుండి 300 స్థానాలకు ఎదిగిందన్నారు. అటల్ బిహారీ వాజ్ పా య్, అద్వానీ లను అనుసరించుకుంటూ విశ్రాంతి లేకుండా పరిపాలన చేస్తూ దేశాన్ని ప్రపంచ స్థాయిలో గుర్తింపు నరేంద్ర మోడీ తీసుకొచ్చారన్నారు. 130 కోట్ల మందికి ఆహారసరాపర చేస్తున్న ఘనత నరేంద్ర మోడీ కి దక్కిందన్నారు. ప్రతి గ్రామంలో మోడీ నీ ప్రజలు మరిచిపోలేరన్నారు . రాష్ట్రంలో బిజెపి ఎదుగుతుంటే కాంగ్రెస్ పార్టీ ఓర్వలేకపోతుందన్నారు. గతంలో కూడా బిజెపి పార్టీపై బిఆర్ఎస్ ఓర్వలేక ఓడిపోయిందన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు. బిజెపి ఉద్యమాల పార్టీ ఎవరికి భయపడే పార్టీ కాదని ఆయన అన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కుర్వ రమేష్, మండల అధ్యక్షుడు దశరథ్, నాయకులు సుదర్శన్ గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్ర వెంకటన్న, చంద్రుడు, గుబ్బ శ్రీను, జనార్దన్ రెడ్డి వెంకటేష్, బాలచందర్, వికాస్ నరసింహ, మనోహర్, భోగం రాజు శ్రీకాంత్ యాదవ్, టైలర్ వెంకటేష్, దయాసాగర్, శ్రీను, చంద్రి శంకర్, శివ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం పోరాడడమే బి టి ఆర్ కి నిజమైన నివాళి




**పాలమూరు మేజర్ న్యూస్:** కార్మిక హక్కుల కోసం పోరాటం చేయడమే సిఐటియు అఖిల భారత వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బిటి రణదీవే కు మనము ఇచ్చే నిజమైన నివాళి సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. బిటి రణదీవే 35వ వర్ధంతి సభను ఆదివారం సిపిఎం జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ బి. టి. రణదివే చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీటీ రణదీవే 19 70లో మొట్టమొదటి అధ్యక్షులుగా పనిచేశారని ,భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని, చిన్న నాటి నుండి చదువులో ముందున్నారని, చదువుతోపాటు రాజకీయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారి స్నేహితులకు రాజకీయాలు వివరించేవారని కొనియాడారు. సిపిఎం పట్టణ కార్యదర్శి చంద్రకాంత్ అతిథి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు కిళ్ళే గోపాల్, టౌన్ కార్యదర్శి రాజకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వీ కురుమూర్తి, వీరాంజనేయులు, పార్టీ సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, భరత్, ప్రశాంత్, ప్రేమ్, ఎం ప్రశాంత్, రాజు, శేఖర్ పాల్గొన్నారు.

## రేపు ఎన్జీవోల కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సోసైటి సర్వసభ్య సమావేశం

**పాలమూరు మేజర్ న్యూస్ :** మంగళవారం స్థానిక పద్మావతీ కాలనీలోని ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలోని సోసైటీ కార్యాలయంలో ఎన్జీవోల కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సోసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సోసైటీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైయ్యే ఇట్టి సమావేశంలో పద్మావతీ, శ్రీనివాస కాలనీలలో కోర్టులో ఉన్న ప్లాట్ల పెండింగ్ కేసులు,గత జనరల్ బాడీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, సర్వే నెంబర్ 201, 202 లోని పూర్తిఅయిన ప్లాట్ల కోర్టు కేసులు తదితర అంశాలపై చర్చించబడునని ఆయన తెలిపారు. కనుక పద్మావతీ, శ్రీనివాస కాలనీలో గృహ, ప్లాట్ల యజమానులు విధిగా హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యునిగా జాన్ వెస్లీ ఎంపిక



**అమరచింత, మేజర్ న్యూస్:** తమిళనాడు రాష్ట్రంలోని మధురైలో జరుగుతున్న సిపిఎం పార్టీ 24వ జాతీయ మహాసభలలో వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రానికి చెందిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని కేంద్ర కమిటీ సభ్యునిగా ఎంపికైనట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిఎస్. గోపి ఆదివారం విలేకరులకు తెలిపారు. మధురైలో జరుగుతున్న సిపిఎం పార్టీ మహాసభలకు అమరచింత మండలం నుంచి హాజరైన్నారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైనందుకు సిపిఎం పార్టీ మండల నాయకులు ఆర్, ఎన్. రమేష్, వెంకటేష్, రాఘవేంద్ర, అజయ్, బుచ్చన్న, శ్యాంసుందర్, రవి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## వనపర్తి జిల్లాలో వైభవంగా సీతారాముల కల్యాణం.. హాజరైన బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ దంపతులు...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లాలో సీతా రాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఏదుల మండల కేంద్రంలోని ఎర్రగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో, కొత్తకోట మున్సిపాలిటీలోని రాఘవేంద్ర స్వామి ఆలయంలో మరియు పెద్దమందడి మండలం చిల్కటోనీపల్లి గ్రామంలో నిర్వహించిన కళ్యాణోత్సవ వేడుకలకు బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలకు విచ్చేసిన రాచాల దంపతులను స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ సీతారాముల వారి చల్లని దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ఈ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురిసి, మంచి పంటలు పండి, రైతులకు అధిక రాబడి రావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని పార్లమెంటులో ఆమోదం పొందేలా చూడాలని సీతా రాములను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, ఏదుల మాజీ సర్పంచ్ మశన్న, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, ఏదుల మండల అధ్యక్షుడు హనుమంతు, ప్రధాన కార్యదర్శి జానకిరామ్, పెద్దమందడి మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, రామన్ గౌడ్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల తలంబ్రాలను సమర్పించిన మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఆర్సీ జీవెలర్స్ అధినేత రామేశ్చంద్ర



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా వనపర్తి పట్టణం లోని అన్ని దేవాలయాల్లో సీతారాముల వారికి వాకిటి శ్రీధర్,వైస్ చైర్మన్ రమేష్ చంద్ర,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వేలాది మంది భక్తులు పోల్గొన్న కల్యాణాల్లో శ్రీ సేతారామ కళ్యాణం గణంగా జరిగింది రామాలయం వెంకటేశ్వర దేవాలయం బాలాంజనేయ కన్యకపర్మేశ్వరి నాగవరం మర్రికుంట పీర్లగుట్ట రాంనగర్ కాలనీ రాజానగరం జగత్పల్లి అచ్యుతాపురం దేవాలయాల్లో ముత్యాల తలంబ్రాలు అందచేశారు ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రామరాజ్యం రావాలని తెలంగాణ లో రామరాజ్యం తేవడం కేవలం కెసిఆర్ కు మాత్రమే సాధ్యం అవుతుందని మళ్లీ కేసీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి కావాలని పూజలు చేశారు కార్యక్రమం లోఉంగ్లం తిరుమల్, ఆవులరమేష్, బలేశ్వరయ్య, విశ్వనాథం, కలకొండ అనంతమ్మ జగదీష్, పోల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కడుకుంట్ల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం జరిగింది. గ్రామంలోని ప్రజలు పాల్గొని సీతారాముల కళ్యాణం తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణ మహోత్సవం

**గుండుమాల్ మేజర్ న్యూస్:** శ్రీరామ నవమిని పురస్కరించుకుని గుండుమాల్ మండల కేంద్రం లోని హనుమాన్ మందిరము ఆవరణలో మంత్రోచరణాలతో శ్రీ సీతరాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి సురేష్ రెడ్డి ప్రజలందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేసి అందరు ఆనందగా ఉండాలని కోరారు. పూజారులు అంక్షింతలు అందజేయగా రాములోరి కళ్యాణం కమనీయంగా జరిగినది ఈ కార్యక్రమంలో గుండుమాల్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇసుక అక్రమ రవాణా 6 టిప్పర్ల పట్టివేత



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కృష్ణ నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను టాస్క్ ఫోర్స్ , పోలీస్ బృందాలు దాడులు నిర్వహించి ఆదివారం పట్టుకున్నారు. ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం అర్ధరాత్రివేళల్లో కృష్ణ నది నుంచి ఇసుకను అక్రమంగా ఆరు టిప్పర్ల ద్వారా సరిహద్దు కర్ణాటక కు తరలిస్తుండగా గుడేబల్లూర్ సమీపంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు, కృష్ణ పోలీసులు సంయుక్తంగా దాడులు చేపట్టి ఆరు టిప్పర్లను స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించి మంధర్ చౌదరి ,పరుశురాం, ఆకాష్, మల్లు, తోటప్ప, దేవ్ ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మండలంలోని కృష్ణ నది నుంచి ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించినట్లైతే వారిపై చట్టపకారం చర్యలు చేపట్టి కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై నవీద్ హెచ్చరించారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు....



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రెండు రోజుల నుంచి సీతారాముల కళ్యాణ మహోత్సవ పనిలో నిమగ్నమై అంగరంగ వైభవంగా రమనీయంగా ఎంతో ఆనందంతో సంతోషంగా సీతారాముల కళ్యాణం వేడుకలు జరిగాయి. నర్వ మండల పరిధిలో వివిధ గ్రామాలు నర్వ, లంకాల, యాంకి, కల్వాల్, సిపూర్, రాయకోడు, పెద్ద కడుమూరు, వివిధ గ్రామాలలో ఎంతో ఆనందంతో సీతారాముల కళ్యాణం జరుపుకున్నారు. అనంతరం సీతారాములని పల్లకిలో ఊరేగింపు చేస్తూ భజన పాటలతో, కోలాటంతో జనాలను ఎంతో ఆకట్టుకున్నాయి. రాములవారి మండపంలో చక్రభజనతో గ్రామ ప్రజలు భక్తులు భక్తి పౌర వశ్యం తో ఓలలాడిన తరుణం ఎంతో అద్భుతంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధే బీజేపీ ధ్యేయం



**కృష్ణ మేజర్ న్యూస్ :** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశ అభివృద్ధే బీజేపీ ధ్యేయమని బిజెపి జిల్లా నాయకులు సోమశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ శాఖ అధ్వర్యంలో మండల అధ్యక్షులు నర్సప్ప పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు ఎంపీ స్థానాలు నుండి 15 ఏళ్ళుగా కేంద్రంలో అధికారంలో ఉంటూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ పనిచేస్తున్నరన్నారు. దేశప్రజలకు అనేక సంక్షేమ పథకాలతో దినదిన అభివృద్ధితో యావత్ ప్రపంచం భారత్ వైపు చూసేలా అభివృద్ధి చేసిన ఘనత బిజెపి నరేంద్ర మోదీ దన్నారు. ఈ కార్యక్రమంలో అమర్ కుమార్ దీక్షిత్, దండు రాఘవేంద్ర,తిమ్మప్ప, డీకే కిష్టప్ప, శంకరప్ప, జిల్లా మహిళా మోర్చా లక్ష్మీ సింగ్, బీజేవైఎం నాయకులు సచిన్ బట్, శివ, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని బిజెపి నాయకులు భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బాబి దేవ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా పలు కాలనీలు, వివిధ గ్రామ పంచాయతీలలో బిజెపి జెండాను పార్టీ నాయకులు ఎగరవేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు మొగిలి దుర్గాప్రసాద్, సూర్య కృష్ణ గౌడ్, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, నీరుకంటీ రాఘవేందర్ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, బోడ నర్సింహ, పాలకూర్ల రవిగౌడ్, ధనుజు నరేష్ చారి, గంగాధర చారి, కొల్లూరి శ్రీధర్, నరేష్ గౌడ్, శ్రీకాంత్, దేవర్ల అంజి, లక్ష్మీనరసింహ, సాయికుమార్, అరవింద్ రెడ్డి, రాము తదితరులు ఉన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం



**నాగర్ కర్నూల్ (ఉప్పు నుంతల), మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగినది.. ఉప్పునుంతల. కంసాన్పల్లి, మామిళ్ళపల్లి, అయ్యవారిపల్లి గ్రామాలలో శాస్త్రోత్సంగా వేద పండితుల సమక్షంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఉప్పునుంతల్లో శ్రీ శ్రీ శ్రీ కేదారేశ్వర చెన్నకేశవ స్వామి ఆలయం మరియు కంసాన్పల్లి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు వచ్చిన భక్తులకు ఉప్పునుంతల కొత్త యశోద ఫంక్షన్ హాల్ యజమాని కొత్త చిన్న జంగి రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానాన్ని నిర్వహించారు. మరియు కాంసాన్పల్లి లో కీర్తిశేషులు పోలా లక్ష్మీదేవమ్మ వీరభద్రయ్య జ్ఞాపకం వాళ్ళ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి. మాజీ ఎంపీపీ అరుణ నర్సింహారెడ్డి. మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి. కొత్త చిన్న జంగి రెడ్డి. తిప్పర్తి జగన్మోహన్ రెడ్డి మాజీ సర్పంచ్ కర్నే లక్ష్మీనారాయణ మేడమోని భాస్కర్ మడ్డి తిరుపతయ్య గౌడ్ శేఖర్ గౌడ్ చింతగాల శ్రీనివాసులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ



**నాగర్ కర్నూల్(ఉప్పునుంతల), మేజర్ న్యూస్ :** మండలంలో లక్ష్మాపూర్ గ్రామంలో బిజెపి పార్టీ ఆవిర్భవించి 45 సంవత్సరాలు సందర్భంగా జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి ప్రధానమంత్రి మోడీ మరియు అమిత్ షా నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల వలె పని చేస్తూ తెలంగాణలో అధికారంలో రావడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు ఎలా సురేందర్ రెడ్డి, వావిలాల విష్ణువర్ధన్, బండ శంకరయ్య, జైపాల్ రెడ్డి, పరుశరాములు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత ఊరు రోడ్డుకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండలం పరిధిలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో పాత ఊరి రోడ్డు పొలాలకు వెళ్లే దారి సర్వేనెంబర్137 లో 150 ఎకరాలకు పొలాల రైతులు రాకపోకలు బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడంతో రాకపోకలు ఇబ్బందులు పడుతున్నారని దామపల్లి చెరువు బ్యాక్ వాటర్ రావడం మనిషి లోతు నీళ్లు తో నానుకుంటూ పోవలసి వస్తుందని వర్షాకాలం వానాకాలం తడిసిపోవాల్సి తడిసి రావాల్సి ఉంటుందని ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోతే భవిష్యత్తులో పాత ఊరు రోడ్డుపై వెళ్తున్న పొలాల రైతులందరూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు రైతులకు రావడం పోవడం మనిషి లోతు నీళ్లు ఉండడం వలన బ్రిడ్జి లేకపోవడం వలన అక్కడున్న ఎస్సీ బీసీలుగా పొలాలకు బ్యాక్ వాటర్ రావడంతో రాకపోకలు ఇబ్బందులు అవుతున్నాయని దీనిపైన అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని వర్షాకాలం వస్తే పొలాలకు బ్రిడ్జి లేకపోవడంతో రైతులకు చాలా ఇబ్బందులు పడుతున్నారని దీనిపైన వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో చీర్ల కృష్ణయ్య స్వామి కొమ్ము పరశురాములు ఆంజనేయులు కర్నే కుర్మయ్య ఈశ్వరయ్య కుమ్ము చంద్రయ్య కొమ్ము సుక్కయ్య నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**- కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎంఎల్ఏ కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి,సరిత దంపతులు,ఎమ్మెల్సీ కే.దామోదర్ రెడ్డి**

**- మున్నూరు కాపు సంఘం వారిచే భక్తులకు అన్నప్రసాద పంపిణీ**



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వేదమంత్ర చరణల మధ్య శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణమహోత్సవం వేదమంత్రోచరణల మధ్య ఘనంగా నిర్వహించారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి సరితా దంపతులను,ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. విశ్వవసునామ సంవత్సరం చైత్ర మాసంశుద్ధ నవమి రోజు శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణోత్సవం పునర్వసు నక్షత్రం అభిజిత్ లగ్న సమయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక క్రతువులు నిర్వహించి కళ్యాణోత్సవాన్ని వేదమంత్ర చరణల మధ్య నిర్వహించారు.మొదటగా విశ్వక్సేన ఆరాధన, రక్షాబంధనం మహా సంకల్పం ప్రవర యజ్ఞోపవీత ధారణ మాల మార్పిడి జిలకర బెల్లం మాంగళ్య పూజ మాంగళ్య ధారణం తలంబ్రాలు వేద ఆశీర్వచనం మంగళహారతి రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ అర్చక బృందంతో వేదమంత్రచరణల మధ్య క్రతువులు నిర్వహించారు. శాసనసభ్యులు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కృప కటాక్షాలు నాగర్ కర్నూల్ ప్రాంత ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, సుభిక్షంగా విరిజిల్లాలని ఆయన కోరారు.ఎమ్మెల్సీ కే.దామోదర్ రెడ్డి పాల్గొని భక్తులతో విరివిరిగా కలిశారు. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సత్యసాయి సేవా సమితి వారు ప్రత్యేకంగా అందజేశారు.



శాసనసభ్యులు దంపతులు పట్టు వస్త్రాలను ప్రత్యేకంగా సమర్పణ చేశారు.కాలనీ మాజీ కౌన్సిలర్ బాదం నరేందర్ సునీత,కొండూరు విజయభాస్కర్ లలిత దంపతులు స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పణ చేశారు. 25 మంది భక్తుల దంపతులు ప్రత్యేకంగా కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి పేరిట గోత్రనామాలతో సంకల్పం చెప్పి కళ్యాణం అనంతరం శేష వస్త్రాలు, ముత్యాల అందజేశారు.బాజా భజంత్రీలు వేదమంత్ర చరణల మధ్య కన్నుల పండుగగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.అనంతరం తలంబ్రాలు, మహా మంగళహారతి, ప్రత్యేక నైవేద్యాలు సమర్పణ చేసి భక్తులందరికీ స్వామి అమ్మవార్ల తలంబ్రాలు వితరణ చేశారు. వాసవి క్లబ్,శిశు మందిర్ పాఠశాల,పలు యువజన సంఘాలు,స్వచ్ఛందంగా మజ్జిగ,నీటి పొకెట్లను,శనగలు, పానకం,భారతీయ జనతా పార్టీ సభ్యులు లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.నాగర్ కర్నూల్ మున్నూరు సంఘం సభ్యులు సీతారామ చంద్రస్వామి కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులందరికీ 5,000 మంది పైగా అన్న ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అర్చక బృందం కందడై శ్రీనివాసచార్యులు, చక్రవర్తి శ్రీనివాసచార్యులు, కరుణ శ్రీ విజయలక్ష్మి పద్మమ్మ వెంకట్రామన్,వేణుగోపాల్, మాడభూషి అజయ్ కుమార్ శర్మన్, శ్రీనివాసచార్యులు,హాకీం సుదర్శన్,ఆకారపు విశ్వనాథం,ఎలిమే ఈశ్వరయ్య,అర్థం రవీందర్,శ్రీనివాసులు, మన్నెపురెడ్డి, మున్నూరు సంఘం అధ్యక్షులుతీగల సుభాష్, కార్యదర్శి పాలమూరు సతీష్,మున్నూరు సంగం యువత సభ్యులు,ఓం రక్ష కోలాట సభ్యులు,వివిధ మహిళా సంఘాలు,వివిదా ప్రాంతాల నుంచి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం





**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలో ఎంతో ప్రశస్తి కలిగి పురాతన దేవాలయమైన శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి పురస్కరించుకొని అనాదిగా వస్తున్న సాంప్రదాయాల ప్రకారం నిర్వహించుకుంటున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ వేడుకలను భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ రీతిలో ఘనంగా జరుపుకున్నారు. సీతారాముల కళ్యాణ మహోత్సవమును తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో దేవాలయ ప్రాంగణమంతా భక్తుల సందడితో కిటకిటలాడింది. మధ్యాహ్నం ఆలయ ప్రధాన అర్చకులు దారూరు రామాచార్యులు తో పాటు వేద పండితులు దారురు లక్ష్మణాచార్యులు, సుదర్శనాచార్యులు తదితరుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు నడుమ భక్తులు తిలకిస్తుండగా సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారి కళ్యాణమును ప్రతి ఒక్కరూ కనులార తిలకించేందుకు ఆలయ కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ నేతృత్వంలోని నిర్వాహకులు తగిన ఏర్పాటు చేశారు.భక్తులు అమూల్యమైన కానుకలు స్వామి వారికి సమర్పించుకొని తమ మొక్కుబడును తీర్చుకున్నారు. మహిళలు భక్తి ప్రపత్తులతో సీతారాముల ఉత్సవమూర్తులకు ఒడిబియ్యం నింపారు. అనంతరం భక్తులు ఆలయంలోని సీతారామ లక్ష్మణుల మూలవిరాట్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. వికాస తరంగిణి మహిళలు భక్తులకు అన్న ప్రసాదం ఇచ్చారు. దాతలు భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేయడంతో పాటు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు.

### రాంరెడ్డిపల్లిలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెల్కపల్లి మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ రామాంజనేయ దేవాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీతారాముల వారి కళ్యాణం మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో తెల్కపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి నరేష్ దంపతులు మరియు మామిడాల భగవాన్ రెడ్డి గారు దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెల్కపల్లి ఎస్సై నరేష్, శ్రీ రామాంజనేయ దేవాలయ కమిటీ అధ్యక్షులు మామిడాల భగవాన్ రెడ్డి, కోశాధికారి వేముల కృష్ణయ్య కార్యవర్గ సభ్యులు ఆవుల చిన్న అంజయ్య, గన్నోజు ప్రవీణ్ కుమార్, వేముల కురుమయ్య, కడుకుంట్ల రాజవర్ధన్ రెడ్డి, చీర్ల చిన్నరాయుడు, గోరంట్ల వెంకటేష్, కర్నాటి శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులు పెద్దలు కర్నాటి యాదవ రెడ్డి, కడుకుంట్లశ్రీధర్ రెడ్డి, అచ్యుతారెడ్డి, ఆవుల బాలస్వామి %ి%, నిరంజన్, చింత కృష్ణయ్య అతినారపు లక్ష్మయ్యయువకులు చింత శ్రీకాంత్ సామ రామ కృష్ణ చింత శివ చింత నరసింహ మహేష్, శివసాయి, ఆనంద్, గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తునతదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
హన్వాడ, కొకుంట్ల, మూసాపేట, భూత్పూర్

**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ

**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్

**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**8008622757**